11. రసాయన పురుగు మందులను సిఫారుసు చేసిన మోతాదులో విచక్షణతో వాడాలి.

12. తప్పని సరైయితే, క్లొరిఫైరిఫాస్ 2.5 మి.లీ. మొగ్గ తొలి పూతదశలో, క్వినాల్‌ఫాస్ 2.5 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లీటరు నీటిలో కలిపి కాయదశలో పిచికారి చేయవలెను.

13. పురుగు ఉద్భృతి ఎక్కువగా ఉన్నచో, ఇండాక్సికార్బ్ 1.0 మి.లీ. లేదా స్పైనో సాడ్ 0.3 మి.లీ. లేదా క్లోరాన్ ట్రైనిలిప్రోల్ 0.4 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మారుకా మచ్చల పురుగు:** ఈ పురుగు మొగ్గ, పూత మరియు పిందెలపై గ్రుడ్లను పెట్టి క్రిమి దశ నుండి పంటను నష్టపరుస్తుంది.

దీని నివారణకు క్లొరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ. లేదా నోవాల్యురాన్ 0.75 మి.లీ.లేదా ఫ్లుబెండియమైడ్ 0.2 మి.లీ. తో పాటు డైక్లొరోవాస్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాయ ఈగ:** కాయ ఈగ ఆశించినచో నష్టము బయటకు కనిపించదు. దీని పిల్ల పురుగు కాయ లోపలే ఉండి గింజలను తినివేస్తుంది. తల్లి పురుగు కాయనుంచి బోరియ చేసుకొని బయటకు వస్తుంది. పిందె దశలో 5% వేప కషాయము లేదా వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. గింజదశలో ప్రోఫెనోఫాస్ 2 మి.లీ.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.





**ఎండు తెగులు:** పంట మార్పిడి అవసరం. తెగులు తట్టుకునే రకాలు ఐ.సి.పి.యల్.87119, ఐ.సి.పి.8863 వేసుకొనవలెను.

**వెర్రి తెగులు (స్టెరిలిటీమొజాయిక్):** ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. తెగులు సోకిన మొక్క ఆకుపచ్చ రంగు గల చిన్న ఆకులను ఎక్కువగా తోడుగుతుంది. దీని నివారణకు 4 మి.లీ. కెల్థెన్ లేదా 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను. తెగులు తట్టు కొను రకములు ఐ.సి.పి.యల్. 87119, 85063, బి.యస్.యం.ఆర్.853, 736 వేసుకొనవలెను.

(సాంకేతిక పరిజ్ఞానము వ్యవసాయ పంచాంగం, ప్రొఫ్‌సర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సేకరించబడినది)


మరిన్ని వివరాలకు సంప్రదించండి :

హెడ్

**కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా**

**కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా)**

హయత్‌నగర్, హైదరాబాద్ - 501 505.

ఫోన్ : 040-24200732

ఇ-మెయిల్ : kvk@crida.in

వెబ్‌సైట్ : : http://www.crida.in



Technical Brochure 8/2016


# కంది సాగులో యాజమాన్య పద్ధతులు




ఎస్.ఎమ్.విద్యాశేఖర్

జి.శ్రీకృష్ణ , వి.మారుతి

కె. దత్తాత్రి

సి.హెచ్.శ్రీనివాస రావు

కృషి విజ్ఞాన కేంద్రం - రంగారెడ్డి జిల్లా

ఐ.సి.ఎ.ఆర్. - కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా)

హయత్‌నగర్ పరిశోధన క్షేత్రము, హైదరాబాద్ - 501 505.



(Cluster FLD on Pulses (Redgram) - NFSM-2016-17)

రంగారెడ్డి జిల్లాలో మెట్టసాగు రైతులు వర్షాధారంగా కంది పంటను సాగుచేయుచున్నారు. ఈ పైరును ఎక్కువగా జొన్న, ఆముదము మరియు మొక్కజొన్న పంటలలో అంతర పంటగా పండిస్తారు లేదా ఏక పంటగా కూడా పండిస్తారు.

**నేలలు:** నీరు త్వరగా ఇంకిపోయే గరప, ఎర్ర రేగడి, చల్కా నేలలు మరియు మురుగు నీరు పోయే వసతి గల నల్లరేగడి నేలల్లో సాగు చేసుకోవచ్చు.

**రకము:** ప్రస్తుతం పి.ఆర్.జి.176, 100,158, ఐ.సి.పి.ఎల్. 84031 (దుర్గ), 87119 (ఆశ), 85063 (లక్ష్మి), యం.ఆర్.జి.66, 1004, డబ్ల్యు ఆర్ జి-65, 27, 33, ఆర్.జి.టి-1 రకాలు సాగులో ఉన్నాయి. ఈ రకాలు 150-180 రోజుల పంటకాలం. సంకర రకము ఐసిపిఎల్ 2740 నీటి వసతి కల నల్లరేగడి నేలలకు అనుకూలము (180 రోజులు).

**విత్తన శుద్ధి:** రైజోబియంను విత్తనంతో కలిపి విత్తితే దిగుబడి పెరుగుతుంది.

**విత్తేపద్ధతి:** నాగలి వెంబడిగాని, సాళ్ళలో గొర్రుతో గాని విత్తుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం అవసరం. విత్తే దూరం 90×10 సెం.మీ. (ఎర్ర నేలలు) మరియు 150×20 సెం.మీ. (నల్లరేగడి నేలలు). కందినారు ప్లాస్టిక్ సంచులలో పెంచి కూడా పొలంలో నాటుకోవచ్చు.

**ఎరువులు:** ఎకరానికి 2 టన్నుల పశువుల ఎరువు, ఖరీఫ్‌లో 8 కిలోల నత్రజని మరియు 20 కిలోల భాస్వరం వేసుకోవాలి. భూసార పరీక్ష




చేయించి, సిఫార్సు మేరకు నత్రజని, భాస్వరం దుక్కిలో వేయాలి. ప్రధాన పంటకు, అంతరపంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి. మొక్కజొన్నకు ఎకరాకు 22 కిలోల నత్రజని మరియు 11 కిలోల భాస్వరం అదనంగా వేయాలి.

**కలుపు నివారణ:** విత్తే ముందు ఫ్లూక్లోరాలిన్ 45 శాతం ఎకరాకు లీటరు చొప్పున పిచికారి చేసి భూమిని కలియ దున్నాలి. విత్తిన వెంటనే గాని మరునాటి రోజున గాని పెండిమిథాలిన్ 30 శాతం ఎకరాకు 1.30-1.60 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. పంట విత్తిన 25 రోజులకు వెడల్పాకు ఆకులు కలుపు ఎక్కువగా ఉన్నచో 250-300 మి.లీ. ఇమాజి థాపైర్ కలుపు మందును, గడ్డి జాతి కలుపు ఎక్కువగా ఉన్నచో క్విజలోఫాస్-పి ఇథైల్ 400 మి.లి. లేదా ప్రోపిక్విజా ఫాన్ మందును 250 మి.లీ. ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**అంతర పంటలు:** కందిలో జొన్న లేదా మొక్కజొన్న (1:2), కందిలో అంతర పంటగా పెసర లేదా మినుము లేదా సోయా చిక్కుడు లేదా వేరుశనగ 1:7 గా వేసుకొనవలెను. కంది మరియు నువ్వులు 1:4, కంది, పత్తి 1:4 లేదా 1:6 వేసుకొనవలెను.

**నీటి యాజమాన్యము:** వర్షాధారంగా పండించినప్పుడు అవకాశమున్నచో పూత, కాత తయారయ్యే దశలో ఒకటి లేదా రెండు తడులు ఇస్తే దిగుబడులు పెరుగుతాయి.

బెట్టకు గురైనప్పుడు యూరియా 20గ్రా. లేదా 10గ్రా. మల్టి-కె లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేసినచో పూత కాత రాలిపోకుండా కాపాడవచ్చు మరియు బెట్ట నుండి కొంత వరకు ఉపశమనం పొందవచ్చు. చేనులో అధిక వర్షాలు పడుతున్నప్పుడు నీరు ఎక్కువైనచో ఇనుము ధాతు లోపం కనిపిస్తుంది. ఆకులు పచ్చగా మారుతాయి. దీని నివారణకు 5గ్రా. అన్నభేదిని 1గ్రా నిమ్మ ఉప్పుతో కలిపి ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను.

## సస్యరక్షణ

**కాయ తొలిచే పురుగు:** పూత, పిందె దశలో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలి.



1. వేసవిలో లోతు దుక్కి చేసి భూమిలోని కోశస్థ దశలు బయట పడేటట్లు చేయటం వలన పక్షులు తినటానికి వీలవుతుంది.
2. పంట మార్పిడి చేయాలి (జొన్న, మొక్కజొన్న, మినుము, ఉలవ, నువ్వులు, సోయాచిక్కుడు)
3. పొలం చుట్టు 4 సాళ్ళు జొన్న రక్షితపైరుగా విత్తాలి. అంతర పంటగా 7 సాళ్ళు పెసర, మినుము వేసుకోవాలి.
4. పచ్చపురుగును తట్టుకొనే రకాలు ఐ.సి.పి.యల్-332, యల్.ఆర్.జి.41, డబ్ల్యు ఆర్.జి.53, 65 లేదా తిరిగి పూతకు రాగల రకాలు యల్.ఆర్.జి.-38 సాగు చేయాలి.
5. పైరు విత్తిన 90-100 రోజుల్లో చిగుళ్ళను ఒక ఆడుగు మేరకు కత్తిరించాలి.
6. ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలను అమర్చి పురుగు ఉనికిని గమనించవలెను.
7. ఎకరాకు 20 పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలి.
8. 5 శాతం వేప కషాయం లేదా 5 మి.లీ. వేప నూనె పిచికారి చేసి తొలి దశపురుగులను అరికట్టవచ్చు.
9. ఎకరాకు 200 లార్వాలకు సమానమైన యన్.పి.వి. ద్రావణాన్ని పిచికారి చేయవలెను లేదా బ్యాక్టీరియా సంబంధమైన బీ.టి. మందును 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి రెండుసార్లు వారం రోజుల తేడాతో పిచికారి చేయాలి.
10. బాగా ఎదిగిన పురుగులను ఏరివేయాలి లేదా చెట్లను బాగా కుదిపి దుప్పట్లలో పడిన పురుగులను నాశనం చేయాలి.